నేటి సమస్యలకు మూలం

# గత ప్రభుత్వ చేతకాని తనమే

- మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీమోహన్

వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 11, నవంబరు 2024

8 పేజీలు

## కార్మిక వర్గాన్ని కదిలిద్దాం - సమస్యలపై సమరానికి సిద్ధం చేద్దాం

- కార్మిక కర్షక ఐక్యత నిర్మిద్దాం
- 26న తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేద్దాం
- ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ తీర్మానం

**విశాలాంధ్ర-తిరుపతి:** ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన బైరాగి పట్టేడలో జరిగింది. జిల్లా నలుమూలల నుండి సభ్యులు హాజరయ్యారు. సమావేశానికి ఏఐటియుసి జిల్లా నిర్మాణ బాధ్యులు నాగ సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎన్నికల సందర్భంగా అనేక వాగ్దానాలు ఇచ్చారని మేనిఫెస్టోలో సైతం సూపర్ సిక్స్ పేరుతో కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 5 నెలలు కావస్తున్నా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏమాత్రం చొరవ చూపటం లేదని అందుకోసం కార్మిక వర్గం కదిలి పోరాటాలకు సిద్ధపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ కార్మికులు ఏఐటియుసి ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాడి 680 నెంబర్ జీవోను

2లో

# మరుగుకు.. పరుగు

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామంటూ ఊకదంపుడు ప్రచారాలే తప్ప క్షేత్ర స్థాయిలో ప్రభుత్వాలు వైఫల్యం. సగానికిపైగా పాఠశాలల్లో మరుగుదొడ్ల ఏర్పాటు అంతంతమాత్రమే. మరుగుదొడ్లు ఉన్నా నిర్వహణ అస్తవ్యస్థం. మహిళా ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయం.

- విద్యార్థుల్లో చెప్పుకోలేని వ్యథ
- ఇబ్బందులలో మహిళా ఉపాధ్యాయులు

**విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేది బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు మాత్రమే. కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నామంటూ ప్రచారం జరిగిందే తప్ప విద్యార్థులకు అందించవలసిన మౌలిక సదుపాయాలలో భాగంగా మరుగుదొడ్ల ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందింది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతూ ఊక దంపుడు ప్రచారం చేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చుకోవాలని అధికారులు గ్రామాలలో నిత్యం ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువును అభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రం మరుగుదొడ్ల సౌకర్యంలేక చెప్పుకోలేని వ్యథగా మిగిలిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిందేనని భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించినా... నేటి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా నిధుల లేమితో నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా బాలికలకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరికొన్ని

2లో

## 26న కలెక్టరేట్ వద్ద ధర్నాతో మోడీ కళ్ళు తెరిపిద్దాం

- కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రానికి గుణపాఠం చెప్పాలి
- ఏపీ రైతు సంఘం నేత కాటమయ్య పిలుపు

**విశాలాంధ్ర-చిత్తూరు:** దేశవ్యాప్తంగా రైతాంగ, కార్మిక విధానాలను కొనసాగిస్తున్న నిరంకుశ మోడీ ప్రభుత్వానికి కళ్లు జరిపించేందుకు ఈనెల 26న కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.కాటమయ్య పిలుపిచ్చారు. ఆదివారం చిత్తూరు లోని ఎస్టియు కార్యాలయంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు దాసరి చంద్ర అధ్యక్షతన కార్మిక, రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన

2లో

## వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

- 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.విక్టర్, పి.మణికంఠ
- కలెక్టరేట్ ఎదుట 104 ఉద్యోగులు నిరసన

6లో

## మోడీ కళ్ళు తెరిపిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** కాటమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలు మెజారిటీ సీట్లు తగ్గించి తగిన బుద్ధి చెప్పినప్పటికీ మోడీ యొక్క విధానాల్లో ఏమాత్రం మార్పు లేదని ప్రజా ఉద్యమాల ద్వారానే దారికి తెచ్చుకోవాలని పేర్కొన్నారు. దేశంలో అంబానీ అదానీల జపం చేస్తూ దేశ సంపద మొత్తం ఇద్దరు, ముగ్గురు కార్పొరేట్లకు అందులోనూ సొంత రాష్ట్రమైన గుజరాతీయులకు పట్టం గట్టడం దుర్మార్గమన్నారు. దేశ సంపద ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో 15 లక్షల కోట్లు కార్పొరేట్ల పారు బకాయిలు రద్దుచేసి, రైతాంగం చిన్న,చిన్న అప్పులను నడ్డి విరిచేలా దౌర్జన్యంగా వసూలు చేయడం చివరకు వారిని ఆత్మహత్యలకు పాల్పడేట్టు చేయడం మోడీ నైజంగా ఉందని ఆరోపించారు. సంవత్సరం రోజులు రైతాంగం ఢిల్లీలో ఉద్యమిస్తే చివరకు తోకముడిచి క్షమాపణ కోరారు తప్ప తిరిగి దొడ్డి దారిన ఆ చట్టాలను తీసుకొచ్చేందుకు పూనుకుంటున్నారని తెలిపారు. కనీస మద్దతు ధర పంటలకు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేసేందుకు నేటికీ ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. రైతు లు వ్యవసాయం వదిలి పట్టణాలకు వలస వస్తున్నారని కేంద్ర ప్రభుత్వ చర్యలే దీనికి కారణమని తద్వారా భవిష్యత్తులో ఆహార భద్రత ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కార్మికులు ఎన్నో ఉద్యమాలకు పూనుకొని సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు చట్టాలుగా మార్పు చేయడం దారుణమన్నారు. కృత్రిమ మేధ, నానో టెక్నాలజీ కారణంగా రోజువారీ పని గంటలు 8 నుండి నాలుగు గంటలకు తగ్గించాల్సి ఉండగా దుర్మార్గంగా 12 గంటలకు పెంచడం కార్పొరేట్ల కోసమే నని అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టీ.జనార్ధన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి 26న కలెక్టరేట్ దిగ్బంధం చేస్తామన్నారు. జిల్లాలో మామిడి రైతులను, పాడి రైతులను మోసం చేస్తూ గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. విజయ డెయిరీ పునః ప్రారంభం, కోసం, చెక్కర ఫ్యాక్టరీని ప్రారంభించాలని ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర ఓబుల్ రాజు దాసరి చంద్ర రమాదేవి విజయ్ గౌరి దామోదరం సురేంద్రనాథ్ సుబ్రమణ్యం మున్నా ఏఐటిసి ఏఐటియూసీ, సిఐటియు ఐఎఫ్‌టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**యర్రావారిపాళ్యం ఎస్సై డి.వై.స్వామి**



**విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం:** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, నాటు సారా తయారుచేసిన, విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని యర్రావారిపాళ్యం ఎస్సై డి.వై.స్వామి హెచ్చరికలు జారీ చేశారు. కావున ఎవరైనా బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయించేవారు వెంటనే ఆపేయాలని కోరుతున్నాము. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాల్సి వస్తుందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నాము అని డి.వై.స్వామి అన్నారు.

### మహ్మద్ అలీకి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**విశాలాంధ్ర-వి.కోట:** మండలానికి చెందిన ఉర్దూ ఉపాధ్యాయులు మహ్మద్ అలీ రాష్ట్ర ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మహ్మద్ అలీ విద్యార్థులలో ఉత్తమ ఫలితాలు తీసుకు రావడంతో పాటు బడి మానేసిన పిల్లలను తిరిగి బడి బాట పట్టించడం వంటి కార్యక్రమాలలోనూ తన దైన శైలిని గుర్తించి ఈ నెల 11 వ తేదీన రాష్ట్ర మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు. మహ్మద్ అలీకి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించనున్న సందర్భంగా మండల విద్యాధికారి తో పాటు సహచర ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# మరుగుకు.. పరుగు

**(మొదటి పేజీ తరువాయి)** చోట్ల బాలుర విద్యార్థులు అసలే మరుగుదొడ్లు లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి.. వాటిని అదుపు చేసుకోవటం వల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తమ గోడు వెళ్లబుచ్చుకుంటున్నారు. తమ బిడ్డలు ఇబ్బంది పడుతున్న పరిస్థితులు చూసి తల్లిదండ్రులు తల్లడిపోతున్నారు. ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారు. మండలంలో మొత్తం 62 పాఠశాలలు ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 5, ప్రాథమికోన్నత పాఠశాలలు 8, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 51 ఉన్నాయి. కల్లివెట్టు, పల్లమాల, నెలవాయి, చల్లమాంబాపురం (తమిళం) పాఠశాలలో విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారు. మరుగుదొడ్లు ఉంటే నీళ్లు ఉండవు.. మరుగుదొడ్డి నీళ్ళు ఉంటే తలుపులు ఉండవు... టాయిలెట్లు కంపు వాసన కొరుతున్నా ముక్కు మూసుకొని పోవాల్సిందే మా వల్ల కాదనుకుంటే చెట్ల పొదలను, రోడ్డు పక్కన గోడలను మరుగుదొడ్లుగా మార్చుకోవాల్సిన దుస్థితి. మరుగుదొడ్లు లేక విద్యార్థులు మరుగుకు పరుగులు తీస్తున్నారు. పాఠశాలల్లో సంఖ్యకు తగినన్ని మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పట్లేదు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 850 మంది విద్యార్థులు ఉన్నారు. బాలికలకు ఆరు మరుగుదొడ్లు ఉండగా బాలురకు నాలుగు మరుగుదొడ్లు ఉన్నాయి. బాలురకున్న మరుగుదొడ్లు కూడా బాలికలకు అందుబాటులోకి తీసుకురావడంతో మగ పిల్లలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రత్యేకమైన నిధులతో మగ పిల్లలకు పాఠశాలల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఉన్నది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు పాఠశాలలో నెలకొన్నాయి. వీరితోపాటు మహిళా ఉపాధ్యాయులు కూడా వారి అవసరాలకు మరుగుదొడ్లు లేకపోవడంతో వారు మనోవేదనకు గురవుతున్నారు. మండలంలోని పాఠశాలలో సగానికి పైగా మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా విద్యాశాఖ యంత్రాంగం పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సంఖ్యాపరమైన ఉన్న పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు నిర్మించి విద్యార్థులు ఆరోగ్యాలు కాపాడాల్సిన పరిస్థితులు ప్రభుత్వంపై ఉంది.

## సి.ఆర్.రాజన్‌ను ఘనంగా సన్మానించిన శ్రీధర్ యాదవ్

**విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు:** వన్నెకుల క్షత్రియ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సి.ఆర్.రాజన్‌ను నియమించడంతో ఆదివారం నాడు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని నిరంతరం పార్టీ కోసం పనిచేశారన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలను గెలిపించుకోవడంలో ఆయన కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. ఆయన సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు ఈ నామినేటెడ్ పదవి కల్పించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తరువాత చూడ చైర్మన్‌గా నియమితులైన కటారి హేమలతను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ జనాబ్ అబ్దుల్ అజీజ్‌కు ఘన సన్మానం

**విశాలాంధ్ర-పుత్తూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా జనాబ్ అబ్దుల్ అజీజ్ ఎన్నికైన సందర్భంగా మస్జిద్ ఏ ముఖద్దస్ ముత్తవల్లి మహమ్మద్ గౌస్, చిత్తూరు పార్లమెంట్ టిడిపి మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు షేక్.సందాని, ఎస్.కే. షబ్బర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మిక వర్గాన్ని కదిలిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** తీసుకురావడం జరిగిందని ఆ జీవో అమలు కోసం 10 వేల రూపాయలు జీతం కోసం కూడా పోరాడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమన్నారు. అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్దరిస్తామని, ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. అయితే ఇసుక అందక నేటికి కూడా అనేక ప్రాంతాలలో పనులుదొరకక నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్న పరిస్థితి కొనసాగుతుందని అందుకోసం నేడు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని, మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల సమావేశాన్ని ఏలూరులో నిర్వహిస్తామని అక్కడ వారి సమస్యలపై పోరాట కార్యక్రమానికి రూపకల్పన జరుగుతుందని, మన జిల్లా నుండి కూడా అందరూ అక్కడికి హాజరవుతారన్నారు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ రుయా హాస్పిటల్, మెటర్నిటీ హాస్పిటల్, ఈఎస్ఐ హాస్పిటల్, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డులకు రూ. 16 వేలు జీతం ఇవ్వవలసి ఉంటే రూ.10 వేలు రూ.11 వేలు ఇచ్చి కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు మాకేంటి లాభం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని, వీరి సమస్యలను కూడా అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తామని, కార్మికులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ఈ నెల 26వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని వారు అన్నారు. ఆశా కార్మికులకు ఇచ్చిన హామీల కోసం జీతాలు పెంపు కోసం, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం.. నాణ్యమైన యూనిఫామ్ కోసం, గుర్తింపు కార్డుల కోసం, అలాగే అంగన్వాడీ కార్మికులు 42 రోజుల సమ్మె ఫలితంగా వచ్చిన హామీల అమలు కోసం, ఆ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు లోకేష్ ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం చలో అసెంబ్లీ నిర్వహిస్తామని కార్మికులు పెద్ద ఎత్తున కదిలి రావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి, కె.రాధాకృష్ణ, నాయకులు ఎన్‌డి రవి, కేవై రాజా, వైఎస్ మనీ, ఉదయ్ కుమార్, చాముండేశ్వరి, చంద్రబాబు, నాగేంద్ర, నాయకులు బాబు, హేమావతి, అన్నాదొరై, రవి, వాణి, బుజ్జి, కార్తీక్, శ్రీనివాసులు, సుశీల, చంద్రకళ, అల్లా బకాస్, మునీంద్ర, పురుషోత్తం రెడ్డి, వెంకటేష్, బాలాజీ, రైల్వే బాల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా చండీయాగం ప్రారంభం

**విశాలాంధ్ర-తిరుపతి:** శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హోమం (చండీయాగం) ఆదివారం ఘనంగా ప్రారంభ మైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హోమ మహోత్స వాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు చండీయాగం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, నిత్యహోమం, చండీహోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం హోమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహిస్తారు. కాగా, గృహస్తులు రూ.500 టికెట్‌తో ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ దర్శించుకున్నారు ఆలయ ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. వేద ఆశీర్వాదం అనంతరం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. తెలుగుదేశం నాయకులు సూపర్ మార్కెట్ హరి సాగర్ నాయుడు కార్తీక్ పుంగనూరు చౌడేపల్లి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులు ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆదివారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో ఎన్నికలు జరిగాయి. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా హుస్సేన్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పార్థసారథి, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం, సరిత, అశోక్, ట్రెజరర్ గా పన్నీర్ సెల్వం, జనరల్ సెక్రెటరీగా సుధాకర్, జాయింట్ సెక్రటరీలుగా చంద్రశేఖర్, కిరణ్ కుమార్, జీవరత్నంలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోపీనాథ్, ఈసీ మెంబర్లుగా ప్రవీణ్ కుమార్, మహేశ్వరి, మధుసూదన్, ఫణి కుమార్‌లు ఎన్నికయ్యారు.

## తహసీల్దారుగా నాగరాజు

విశాలాంధ్ర-కార్వేటినగరం: పాలసముద్రం మండలం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా పిడిటిగా పనిచేస్తూ ఆదివారం కార్వేటినగరం తాసిల్దారుగా భగవతి నుండి తాసిల్దార్ బాధ్యతలుస్వీకరించారు. కార్వేటి నగరంలో పనిచేస్తున్న తాసిల్దార్ భగవతి ఐదు నెలలు పాటు సెలవు పై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ పిడిటి పాలసముద్రంలో పనిచేస్తున్న కొమ్ము నాగరాజును కార్వేటినగరం తాసిల్దారుగా నియమించారు. ఆదేశానుసారం కొమ్ము నాగరాజు ఆదివారం తాసిల్దార్ భగవతి నుండి పదవి బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను నిష్పక్ష పాతంగా పరిష్కరించి ప్రభుత్వ కార్యక్రమాలు లబ్ధిదారులకు అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని తాసిల్దార్ తెలిపారు. తహసిల్దార్ భగవతి, డిటి త్యాగరాజు లు నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ నాగరాజును మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజులు, వీఆర్వోలు, కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# 18న సచివాలయాల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18వ తేదీ గ్రామ సచివాలయాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్, సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం రామాపురంలో ఆదివారం సీపీఐ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు... పట్టణాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలని వారు డిమాండు చేశారు. వైసీపీ హయాంలో పేదలకు ఇళ్ల కేటాయించడంలో చాలా నిర్లక్ష్యం చేశారన్నారు. చాలా మంది పేదలకు ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు చూపించలేదన్నారు. అప్పట్లో ఒక్కో ఇంటికి కేవలం రూ.1.80లక్షలు మాత్రమే కేటాయించడం వలన నిర్మాణం చేయలేక పోయారన్నారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండు చేశారు. ఇలాంటి సమస్యలపై గ్రామ సచివాలయాల వద్ద ధర్నా చేస్తామన్నారు. ఈ ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఆర్ శ్రీనివాసులు, నరసింహారావు, రాజయ్య, వినాయక, చెంగమ్మ, పెంచలయ్య, రాజేశ్వరి, లక్ష్మి, అనురాధ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో భారీగా గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-చంద్రగిరి: గంజాయి విక్రయించినా సేవించినా చట్టపరంగా శిక్షార్హులని అటువంటి వారిపై కఠినంగా తగిన చర్యలు తీసుకుంటామని చంద్రగిరి సీఐ పి. సుబ్బరామిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం సిఐ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి విక్రేతలతో పాటు మరో 5 మందిని అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఎం.కొంగరవారిపల్లి జగనన్న కాలనీలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఇద్దరు మహిళలతోపాటూ మరో 5 మంది విక్రయదారులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుండి 22 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితులను శనివారం తిరుపతి కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఐ.అనిత, ఎ ఎస్ ఐ సుధాకర్, హెచ్ సి లు నాగరాజు, దివాకర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: చరిత్రకారులు టిప్పు సుల్తాన్ జయంతి వేడుకల్లో పట్టణంలో ఉన్న మైనార్టీలతో కలిసి టిడిపి నాయకులు సయ్యద్ సుహేల్ భాష సద్దాం హుస్సేన్-అమీర్ భాష ఘనంగా నిర్వహించడం జరిగింది జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అంతేగాక పట్టణంలోని ప్రభుత్వ రియా వైద్యశాల నందు రోగులకు పండ్లు పాలు బ్రెడ్ పంపిణీ చేశారు అదేవిధంగా పట్టణ పురవీధుల గుండా ఆయనను స్మరించుకుంటూ మైనార్టీ సోదరులంతా ర్యాలీ ర్వహించారు చరిత్ర కార్యుడైనటువంటి టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన పాలనలో ప్రజలంతా సుభిక్షంగా జీవించడం జరిగిందని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక నిర్ణయాలు ఆయన తీసుకుని పరిపాలన చేపట్టడం జరిగిందన్నారు అలాంటి చరిత్రకారుడైన మహోన్నత వ్యక్తి టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం మైనార్టీలకు వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### - మనసు దోచుకున్న కలయిక

విశాలాంధ్ర-చౌడేపల్లి: పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 1993-94 పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు విద్యను నేర్పించిన గురువులను తొలుత ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హోదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో 1993-93 సంవత్సరపు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రమేష్ రాజు ఆరోపణలు అవాస్తవం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** విధుల్లోకి తీసుకోవడానికి ముక్కంటి ఆలయ అధికారులు కొందరు డబ్బు డిమాండు చేశారని పొరుగు సేవల ఉద్యోగి రమేష్ రాజు చేసిన ఆరోపణలు అవాస్తమని ఆలయ ఉద్యోగుల సంఘం నేతలు ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ముక్కంటి ఆలయంలో కంచు గడప వద్ద విధులు నిర్వర్తించే రమేష్ రాజు గత నెల 4వ తేదీన విధులకు గైర్హాజరు అయ్యారన్నారు. అప్పటి ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ఆదేశాల మేరకు రమేష్ రాజును విధుల నుంచి తొలగించి... అతని స్థానంలో వేరొక ఉద్యోగిని నియమించారన్నారు. రమేష్ రాజును విధుల నుంచి తొలగించిన తరువాత ఆలయ అధికారులను ఆయన కలవలేదన్నారు. ఆలయ సూపరింటెండెంటు, సీఎస్వో నాగభూషణ యాదవ్, తనిఖీదారుర హరిబాబు యాదవ్ తనపై కక్ష కట్టి విధుల నుంచి తొలగించారని రమేష్ రాజు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రమేష్ రాజును విధుల్లోకి తీసుకోవడానికి ఆలయ అధికారులు డబ్బు డిమాండు చేశారనడం అబద్ధమన్నారు. విధుల తొలగించారనే ఉద్దేశ్యంతో రమేష్ రాజు ఈ ఆరోపణలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరసింహామూర్తి, ఏఈవోలోకేష్ రెడ్డి, సీఎస్వో నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర గురుకుల్, వేద పండితులు శివప్రసాద్ శర్మ, పురోహితుడు అర్ధగిరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషోద్ధారకుడు సి.పి.బ్రౌన్

**విశాలాంధ్ర-గంగవరం** : ఒక ఆంగ్లేయ అధికారిగా ఉండి కూడాతెలుగు సాహిత్యానికి, భాషకు ఎనలేని సేవ చేసినతెలుగు భాషోద్దారకుడు సిపి బ్రౌన్ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు కొనియాడారు. ఆదివారం బ్రౌన్ జయంతిని కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడో పడి ఉన్న సాహిత్య గ్రంథాలన్నింటినీ సేకరించి, తాళపత్రాలలో అవసాన దశలో ఉన్న గ్రంథాలను సొంతడబ్బులు వెచ్చించి పండితుల చేత పరిష్కరింప జేసి ముద్రించి తెలుగు జాతికి అందించిన తెలుగు సాహితీ కర్షుడు బ్రౌన్ అని కొనియాడారు. తెలుగు వారి అపురూప సంపద వేమన పద్యాలను ముద్రించి మనకు అందించడమేగాక వాటిని ఆంగ్లంలోకి తర్జుమాచేసి విశ్వవ్యాప్తం చేశాడన్నారు. జాన్ లేకుంటే మనకు అనేకగ్రంథాలు లభించేవి కావన్నారు. ఈనాటికీ ప్రామాణికంగాఉన్న తెలుగు – ఇంగ్లీషు, ఇంగ్లీషు – తెలుగు నిఘంటువులుబ్రౌన్ తయారు చేసినవేనన్నారు . ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, చంద్రశేఖరయ్య , సయ్యద్ మొహిద్దీన్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలలో బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డి

**విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన పలు కార్తీక వనభోజన కార్యక్రమాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు పాల్గొన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంతో పాటు వివిధ శుభకార్యాలకు, పరామర్శలకు బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి హాజరయ్యారు. కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న రిషితారెడ్డి మాట్లాడుతూ అందరితో కలిసి కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం,ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటిచెబుతున్నాయని తెలిపారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను,హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి ఈ కార్తీక వనభోజనాలను జరుపుకుంటున్నట్లు తెలిపారు.

# ఆధార్ సేవలలో ప్రజలకు తప్పని తిప్పలు

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు మండలంలో ఆధార్ సేవలకు సంబంధించి ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.ప్రస్తుతం మీసేవ కేంద్రాల్లో ఎక్కడ కూడ ఆధార్ సేవలు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో సత్యవేడు పట్టణంలోని మూడవ సచివాలయం, మదనంబేడు సచివాలయాల్లో ఆధార్ సేవలను ప్రారంభించారు.దీంతోపాటు దాసుకుప్పం గ్రామీణ బ్యాంకులో ఏజెన్సీ వారు ఆధార్ సేవలను అందించడం జరిగింది.అయితే ఇప్పుడు మదనంబేడు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ బదిలీ అయి వేరొకరు బాధ్యతలు చేపట్టడంతో ఆధార్ సేవలు ఆగిపోయాయి.ఈ క్రమంలోనే దాసుకుప్పం గ్రామీణ బ్యాంకులో కూడా సాఫ్ట్వేర్ డౌన్లోడ్లో సాంకేతిక కారణాలు ఏర్పడడంతో ఆధార్ సేవలు ఆగింది.పైగా ఇక్కడ ఆధార్ సేవలు నిలిచిపోయి మూడు వారాలు పూర్తయిన పునరుద్ధరణ జరగలేదు.ఆధార్ సేవలు కోసం ప్రతిరోజు పది నుంచి 20 మంది వరకు గ్రామీణ బ్యాంకు చుట్టూ ప్రదర్శన చేస్తున్నారు.కానీ ప్రజలు ఎప్పుడు వెళ్ళిన గ్రామీణ బ్యాంకు ఆధార్ కేంద్రం మూసే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.దీంతో ఇన్నాళ్లు సత్యవేడు పట్టణం మూడవ సచివాలయంలో అందిస్తున్న ఆధార్ సేవలే మండల ప్రజలకు దిక్కుగా మారింది.కానీ ప్రస్తుతం అది కూడ అట్టకెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్తో సహా అందరికీ ప్రస్తుతం హౌసింగ్ మ్యాపింగ్ సర్వే పనులు అప్పగించడం వల్ల ఇది పూర్తి అయ్యేవరకు ఆధార్ సేవలు ప్రజలకు అందే పరిస్థితి ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నాయి.పైగా సంక్షేమ పథకాలు,బ్యాంకు ఖాతాలు,రెవెన్యూ సంబంధించిన సేవలు,ఇతర ఏ పనులకు అయిన ఆధార్ కార్డు తప్పని పరిస్థితి.దీంతోపాటు ఆధార్ కార్డులో చిరునామా మార్పు,వేలిముద్రల నమోదు,కొత్త కార్డులు కోసం ప్రజలు ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సిందే. కానీ ప్రస్తుతం సత్యవేడు మండలంలో ఆధార్ సేవలు దాదాపు నిలిచిపోవడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది.ఆధార్ సేవలు అందించాలన్న ఉద్దేశంతో పెద్దఈటిపాకం సచివాలయానికి ఇందుకు సంబంధించిన ఐమిషన్,వేలిముద్రల నమోదు తదితర కంప్యూటర్ వంటి పరికరాలను జిల్లా అధికారులు ఏడాది క్రితమే సరఫరా చేశారు.అయితే ఇందుకు సంబంధించిన కనెక్షన్ ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో లక్షలాది రూపాయలు విలువచేసే పరికరాలన్నీ నిరుపయోగంగా మారింది.దీంతో మండల ప్రజలు ఆధార్ సేవల కోసం ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తుతుంది.మండలంలో ఎక్కడ కూడా ఆధార్ సేవలు లేకపోవడంతో ఏమి చేయాలో పరిస్థితి మండల ప్రజలకు ఏర్పడుతోంది. పైగా ఆధార్ సేవలు మండల ప్రజలకు సక్రమంగా అందేలా చూడడంలో ఇటు జిల్లా అధికారులు,అటు మండల అధికారులు నిర్లక్ష్యం వహించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతుంది.ఇప్పటికైనా దీనిపై జిల్లా అధికారులు స్పందించి మండల ప్రజలకు ఏర్పడుతున్న ఆధార్ కష్టాలను తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి

**విశాలాంధ్ర-పలమనేరు :** జిల్లా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలమనేరు డివిజన్ స్థాయి సమావేశం పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారార్థమై జిల్లా చైర్మన్ పి.బి. బాలసుబ్రమణ్యం మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, హెచ్ఆర్పి పాలసీ అమలు చేయాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 25 లక్షలు మంజూరు చేయాలని, వీటన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతనంగా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. పలమనేర్ డివిజన్ నూతన కమిటీకి చైర్మన్గా సి. ప్రశాంత్ కుమార్ రాజా(రాజా) (పలమనేర్ పురపాలక సంఘం), ప్రధాన కార్యదర్శిగా ఎస్ జనార్ధన్(వెటర్నరీ డిపార్ట్మెంట్) వైస్ చైర్మన్గా హరికృష్ణ( సాంఘిక సంక్షేమ శాఖ) ట్రెజరర్గా ఎస్ కిరణ్ కుమార్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సంయుక్త సెక్రటరీగా వి ప్రసాద్ పలమనేర్ పురపాలక సంఘం మరియు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడినది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంట్రాక్టు మరియు ఔటసోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంజి. రామమూర్తి, జిల్లా కోశాధికారి యం. రెడ్డి గోపాల్ డివిజన్ పరిధిలోని మునిసిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, సోషల్ వెల్ఫర్ డిపార్ట్మెంట్, వెటర్నరీ డిపార్ట్మెంట్, హౌసింగ్ శాఖ, బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఖాదీ అండ్ విలేజ్ బోర్డు శాఖ, మరియు వివిధ శాఖల తో పాటు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా యల్లంపాటి కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శిగా హరీష్ రాయల్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు రహంతుల్లా అధ్యక్షతన కమిటీ మొత్తం ప్రమాణ స్వీకారం చేసింది. గౌరవ అధ్యక్షు డుగా వీసీ వెంకటయ్య, గౌరవ సలహాదారుగా వేణు, ఉపాధ్యక్షులు గోపీనాథ్, టీసీ బత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా హకీమ్, కార్య దర్శులుగా మోహన్ రాజు, కె.చంద్రశేఖర్, మైదీన్, అలీం, బాలసుబ్ర హ్మణ్యం, మహిళా కార్యదర్శిగా యాసిన్, కోశాధికారిగా బాలచంద్ర, పీఆర్వోగా ఈశ్వర్, ఏపీఆర్వోగా చక్రపాణి, న్యాయ సలహాదారుగా సూర్య కుమార్, కార్యవర్గ సభ్యులుగా హరి ప్రసాద్, ఎం.బాలు, సి. విజయ్ భాస్కర్, డి.విజయ్ కుమార్, కె. వినయ్ కుమార్, వి బాలాజీ, ముని చంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళ హస్తినియోజకవర్గం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బెల్ట్ నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

### గ్రామాలను ప్రశాంతంగా ఉంచండి

**విశాలాంధ్ర -దొరవారిసత్రం:** గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ నిర్వహిస్తే అలాంటి వారిపై నానాబెయిల్ సెక్షన్ క్రింద కఠినమైన చర్యలు తీసుకుంటామని దొరవారిసత్రం ఎస్ఐ అజయ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ అజయ్‌కుమార్ వారి సిబ్బంది రెండు రోజులు నుండి పూలతోట,శ్రీధనమల్లి, వేణుంబాక, పొలిరెడ్డి పాళ్లెం, కల్లూరు, తల్లంపాడు తదితర గ్రామాల్లో అనుమానం ఉన్న ప్రతి షాపును తనిఖీలు నిర్వహించారు. అనంతరం అక్కడే గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గ్రామస్థులతో ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదే విధంగా గ్రామాల్లో కోడి పందేలు, ఏకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న వెంటనే తమ దృష్టికి తీసుకోని రావాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -గూడూరు : ప్రస్తుత జీవనశైలి ప్రకారం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శరీరంలో షుగర్ లెవెల్స్ నిత్యం తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు మురళి నాయుడు తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ వద్ద లైన్స్ క్లబ్ వై.జెపి ఆధ్వర్యంలో ఉచిత షుగర్ టెస్ట్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు .చెన్నై నగరానికి చెందిన కార్మన్ హెల్త్ కేర్ అండ్ స్పెషాలిటీ వైద్య నిపుణుల పర్యవేక్షణలో క్లబ్ ఆఫ్ గూడూరు వై. జె.పి ఉపాధ్యక్షుడు సుధాకర్ కుటుంబ సభ్యుల సహకారంతో ఉచిత షుగర్ టెస్ట్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యుడు మురళి నాయుడు మాట్లాడుతూ ఈ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఆర్.వి.రావు ,ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కార్వేటినగరం: సోషల్ మీడియాలో ఫోటోను అసభ్యకరంగా పోస్టు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సీ.ఐ హనుమంతప్ప కథనం మేరకు సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్కు చెంది కార్నె సైదిరెడ్డి ఫోటోలను అసభ్యకరంగా మార్పింగ్ చేసి ఫేస్బుక్, సోషల్మీడియాలో వేదికగా 2024 ఆగస్టులో పోస్టు చేసినట్లు గుర్తించిన స్థానిక టీడీపీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అతని కోసం సాంకేతిక నైపుణ్యంతో అతనిని గుర్తించి శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మహిళల ఫోటోలను అసభ్యకరంగా చిత్రీకరించి పోస్టుచేసినా, అలాగే ఇతరులకు షేర్ చేసినా పరువుకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



విశాలాంధ్ర -గూడూరు : గూడూరు పట్టణ సమీపంలోని పంబలేరు బ్రిడ్జి జాతీయ రహదారి వద్ద కారు ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు నెల్లూరు నుండి గూడూరు వైపు వస్తున్న పాల లోడుతో ఉన్న ఆటోను వెనుక వైపు నుండి కారు ఢీకొనడంతో డ్రైవర్ శివ ప్రసాద్ (19) కిందపడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు ఉన్నారన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్కి తరలించారు.

## వన్నియకుల క్షత్రియ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తాం

### - వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్

విశాలాంధ్ర -చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న వన్నియకుల క్షత్రియ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ హామీ ఇచ్చారు. ఆదివారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన సిఆర్ రాజన్ ను వన్నియకుల క్షత్రియ నాయకులు, టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఆర్ రాజన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వన్నియకుల క్షత్రియ కులస్తుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, వారి సంక్షేమం కోరి వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించడం జరిగిందని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి నిధులు కేటాయించక, అభివృద్ధి చేయక నామ మాత్రంగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని మేళవింపు చేసి రాష్ట్ర వ్యాప్తంగా వన్నియకుల క్షత్రియుల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమతా మమతా వాది మౌలానా అబుల్ కలాం ఆజాద్: చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు : దేశభక్తికి మతాలు అడ్డు రావని నిరూపించిన మహోన్నత వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు తెలిపారు. భారత స్వాతంత్ర కోసం పరితపించిన వ్యక్తిగా, మత ప్రాతిపదికన భారతదేశం విడిపోవడాన్ని వ్యతిరేకించిన నిజమైన భారతీయునిగా కొనియాడబ డుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప సమత, మమత వాది అని కీర్తించారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని. భారత దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో.ఢిల్లీలో ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు అబుల్ కలామ్ ఆజాద్, భారతా వనికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించు కున్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ఆధునిక సమా జానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యతోనే మనిషి అభివృద్ధి చెందుతాడనీ నిరూపించిన గొప్ప విద్యావేత్త కలాం అని కొనియాడారు.

## రాష్ట్ర వాల్మీకి/బోయ పెడరేషన్ ఛైర్మెన్ బొజ్జమ్మను వెంటనే తొలగించాలి

విశాలాంధ్ర-పలమనేరు : వాల్మీకేతరులైన బొజ్జమ్మను రాష్ట్ర వాల్మీకి బోయ పెడరేషన్ ఛైర్మెన్ గా నియమించునందుకు పట్టణంలోని వాల్మీకులు తీవ్రంగా మండి పడ్డారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో వాల్మీకులు సమావేశం న ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరాల తరబడి వాల్మీకుల సమస్యలపై, హక్కు లపై ఉద్యమాలు, ఆందోళలు కృషి చేసిన వారు ఎందరో ఉండగా ఏకిల సామాజిక వర్గానికి చెందిన కర్నూలు జిల్లా ఆలూరు కు చెందిన బొజ్జమ్మను రాష్ట్ర పెడరేషన్ ఛైర్మెన్ గా నియమించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే తొలగించి రాష్ట్ర పెడరేషన్ ఛైర్మెన్ గా వాల్మీకి/బోయ లకు చెందిన వారిని నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం విచారించ కుండా వాల్మీకి/బోయ సామాజిక వర్గం కాని వారిని మరో సారి వాల్మీకి/బోయల తమ హక్కుల సమస్యలనుండి పక్క దారి పట్టి పట్టించడమేనన్నారు. వాల్మీకులు తమ హక్కుల కోసం పోరాడ కుండా అణచి వేసేందుకు ప్రభుత్వం ఇలా చేసిందని భావించవలసి వస్తుందన్నారు. వెంటనే బొజ్జమ్మను తొలగించి అర్హులైన వాల్మీకులను చైర్మెన్ గా పదవి, డైరెక్టర్ల పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో న్యాయవాది ఎల్. భాస్కర్, మాజీ సర్పంచులు జి. నాగరాజు,గంగప్ప, డాక్టర్ సుబ్రమణ్యం, ఎన్. రామచంద్ర నాయుడు,కె. శ్రీ నివాసులు, టి. గణపతి, వెంకట్రమణ , గంగవరం బాలాజీ, శంకరప్ప, బాలక్రిష్ణ, టి. ప్రభాకర్, టి. మంజునాద్, టి, బాలక్రిష్ణ, నరశింహులు, మునస్వామి, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు .

## తప్పు చేశానని నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధం

### - టీడీపీ నేత గోపినాథ్

విశాలాంధ్ర – కుప్పం : గత కుప్పం మున్సిపల్ ఎన్నికలలో ఎవరికి అమ్ముడుపోలేదని. తనపై వస్తున్న ఆరోపణలు నిజం అని నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్దంఅని టిడీపీ సీనియర్ నేత గోపినాథ్ తప్పు చేయలేదంటూ పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో ప్రమాణం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి కష్టపడి పనిచేస్తున్న సొంత పార్టీ నేతలే నిరాధారమైన ఆరోపణలు చేయడంతో తీవ్రమైన మనోవేదన అనభవిస్తున్నాని టీడీపీ సీనియర్ నేత,గత కుప్పం మున్సిపల్ ఎన్నికల కౌన్సిలర్ అభ్యర్థి హర్ష తండ్రి , కుప్పం మాజీ సర్పంచ్ మమత భర్త గోపీనాథ్ పట్టణంలోని పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో అమ్మవారి హారతి పై సత్య ప్రమాణం చేశారు. పార్టీకి ఏనాడు ద్రోహం చేయని తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని గంగమ్మ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని అన్నారు. నా కుమారుడిని గత మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ వైసిపి చైర్మన్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ పై తెదేపా పార్టీ తరుపన కౌన్సిలర్ అభ్యర్థిగా నిలబెట్టామని ఆ విషయంగా తాను ఎలాంటి నగదు డాక్టర్ సుధీర్ వద్ద నుంచి నేను తీసుకోలేదని అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని అన్నారు. ఆరోపణలు నిజం అని నిరూపిస్తే ప్రాణత్యాగానికైనా సిద్ధం అని స్పష్టం చేశారు. నాపై తప్పుడు ఆరోపణలు సరికాదన్నారు.

### కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంకు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్య పాళెం పాఠశాల లలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కయ్యూరు బాలసుబ్రమణ్యంకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. విజయవాడలో ఏ-కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగే జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈయన ఈ పురస్కారం అందుకోనున్నారు. వినూత్న బోధన, కళలద్వారా ఉత్తమ శిక్షణ సాహితీ,సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం బాలసుబ్రహ్మణ్యంకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇస్తున్నారు. ఈ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు

విశాలాంధ్ర -గూడూరు : గత 50 సంవత్సరాల్లో యూట ీఎఫ్ అనేక ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయులకు రావలసిన హక్కులు సాధించడం జరిగిందని రాబోయే రోజుల్లో అందరం సమిష్టిగా ముందుకి వెళ్లాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు పిలుపు నిచ్చారు.గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా మండల మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకుం టున్నామని యుటిఎఫ్ స్థాపన తర్వాత ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు అనేక బెనిఫిట్స్ సాధించడం జరిగిందని గుర్తు చేశారు . ఉపాధ్యాయులకు ఏ కష్టం వచ్చినా యూటీఎఫ్ అండగా ఉంటుందని అందుకే ఇతర యూనియన్ల నుండి మన సంస్థలోకి వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నిర్మల ,సూర్య ప్రకాష్ ,రామచంద్రయ్య, విజయభాస్కర్ ,సుధీర్ ,నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్తీక వన భోజనం

**విశాలాంధ్ర -గూడూరు :** గూడూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వనభోజన కార్య క్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని వనభోజనాన్ని స్వీకరించారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని గమల్లపాలెంలో ఉన్న రుక్మాబాయి సమేత పాండురంగ విఠల్ నాథ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలుపుదాం

### -అంకయ్య చౌదరి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తిని మొదటి స్థానంలో నిలుపుదామని నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశీలకులు అంకయ్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదుపై పత్ర్యేక దృష్టి సారించారన్నారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సభ్యత్వ నమోదుపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. అందుకు అనుగుణంగా టీడీపీ శ్రేణులు సభ్యత్వం చేయించాలని ఆయన కోరుకున్నారు. టీడీపీలో సభ్యత్వం తీసుకుంటే జరిగే లాభాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో సభ్యత్వ నమోదు చేయించి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మంచి పేరు తేవాలని ఆయన కోరుకున్నారు. ఈ సమీక్షలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, విజయకుమార్, కామేష్ యాదవ్, పొన్నారావు, గాలి మురళినాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా

## తలపా దామోదర్ రెడ్డి నియామకం



**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** జాతీయ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్తగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన యువకుడు ఉత్సాహవంతుడైన తలపా దామోదర్ రెడ్డి నియామకమయ్యారు. విజయవాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా తలప దామోదర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్తగా ఎన్నికైన దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన టువంటి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి, తిరుపతి డిసిసి అధ్యక్షులు బాలగురం బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ కి శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు పూర్వ వైభవం తీసుకురావడానికి తనవంతు శాయశక్తుల కృషి చేస్తానని దామోదర్ రెడ్డి తెలిపారు.

# ముఖ్యమంత్రి తాట తీస్తామన్నా ఆగని బెల్ట్ షాపులు

## ప్రేక్షక పాత్ర వహిస్తున్న నాగలాపురం ఎక్సైజ్ అధికారులు

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు మండలంలో పలుచోట్ల బెల్టు షాపుల జోరు కొనసాగుతున్నాయి. ఎక్కడైనా బెల్ట్ షాపులు కొనసాగితే తాట తీస్తానంటూ స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే.అయితే ఇవేవీ నాగలాపురం ఎక్సైజ్ అధికారుల చెవికి ఎక్కడం లేదు. విచ్చలవిడిగా పలుచోట్ల బెల్ట్ షాపులు నడుస్తున్న చర్యలు తీసుకోవడంలో ఎక్సైజ్ అధికారులు మీనమేషాలు లెక్కించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పైగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీలో భాగంగా లక్షలాది రూపాయలు వెచ్చించి కొందరు వ్యాపారస్తులు లాటరీ ద్వారా మద్యం షాపులను దక్కించుకున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే మండలంలో పది మద్యం షాపులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.అయితే బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాల్సిన నాగలాపురం ఎక్సైజ్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు లేకపోలేదు.కాగా మండలంలో రామచంద్రాపురం గ్రామంలో ఏకంగా దేవాలయానికి సమీపంలోని బెల్ట్ షాపు నడుస్తోంది.దీంతోపాటు అప్పయ్యపాల్యం, సిద్ధమఅగ్రహారం, ఇరుగుళం,కొల్లేరు పాలెం, పీవీపురం, మధనంబేడు, ఖాదర్వేడు, దాసు కుప్పం తదితర ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. పైగా శ్రీసిటీ ప్రాంతాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపుల్లో ఏకంగా తమిళనాడు మద్యం సీసాలు విక్రయించడం సర్వసాధారణంగా మారిపోయింది.ముఖ్యంగా రామచంద్రపురం, అప్పయ్యపాల్యం, ఇరుగుళం ప్రాంతాల్లో మూడు నాలుగు మద్యం షాపులు కొనసాగుతున్నట్టు సమాచారం.ఇక్కడ తమిళనాడు చీప్ క్వార్టర్ మద్యం 200 రూపాయలకు బెల్ట్ షాపుల నిర్వాహకులు విక్రయిస్తున్నారు.పైగా కాసుల కోసం కక్కుర్తి పడి బెల్ట్ షాపుల నిర్వాహకులతో కొందరు ఎక్సైజ్ సిబ్బంది కుమ్మక్కు కావడంతో చర్యలు తీసుకోవడంలో ఎక్సైజ్ శాఖ వెనుకంజ వేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.దీంతో బెల్ట్ షాపుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు భిన్నంగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం ప్రశ్నార్థకంగా మారుతుంది.ఇప్పటికైనా దీనిపై జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి మండలంలో యదేచ్ఛగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల కట్టడికి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

## కలెక్టరేట్ ఎదుట104 ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం చిత్తూరు కలెక్టర్ ఎదుట 104 ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం విక్టర్, పి మణికంఠ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా తమకు అరబిందో సంస్థ యాజమాన్యం బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. 2020 సంవత్సరం తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి జీవో నెంబర్ - 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్లును అరియర్స్ రూపంలో చెల్లించాలన్నారు. 104 విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఆప్కాస్ లో విలీనం చేయాలని కోరారు. వీటితో పాటు గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం జీవో నెంబర్ - 4459 మేరకు అరబిందో సంస్థ యాజమాన్యమే ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన పిఎఫ్, ఈఎస్ఐ వాటాను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 104 వాహనాల ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లను వెంటనే రెన్యువల్ చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే తమ విధులు నిర్వహించుకునేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము విధులను బహిష్కరించి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం నేతలు సురేంద్ర, భాస్కర్, శ్రీకాంత్ పలువు 104 ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

### చిత్తూరు జిల్లా ఏపీడబ్ల్యుజే నేతలు

**విశాలాంధ్ర -చిత్తూరు :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడుతున్న ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే)ను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు లోకనాథం, కార్యదర్శి మురళీకృష్ణలో పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడే యూనియన్ ఏదైనా ఉందంటే ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని గుర్తు చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం ను నిర్మించుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి కె .యం అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు మురహరి రెడ్డి, శివ ,జాయింట్ సెక్రటరీ ఇషార్ అహ్మద్, కోటీశ్వర్ యాదవ్, చంద్ర మోహన్, కార్యవర్గ సభ్యులు సురేష్, జగన్నాథం,జీవన్,ఖాన్, వెంకటేసులు,గోవింద స్వామి,రమేష్,వెంకటేసులు, ఉదయ రెడ్డి పాల్గొన్నారు

### ప్రమాదవశాత్తు మర్రిచెరువులో పడి

## ఇద్దరు యువకులు దుర్మరణం

**విశాలాంధ్ర-చిల్లకూరు:** మండలపరిధిలోని అన్నంబాక గ్రామపంచాయితీలోని మర్రిచెరువులో ఆదివారం మద్యాహ్నం ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.నల్లూరు శ్రీకాంత్ (18), కాకి ఆనందబాబు (18) అనే యువకులు స్నానం చేసేందుకు మర్రిచెరువులో కి వెళ్ళడం జరిగింది. వీరిద్దరు అకస్మాత్తుగా చెరువులో గ్రావెల్ వెలికితీసిన గుంటలోకి వెళ్ళడం,వీరికి ఈత రాకపోవడంతో ప్రమాదానికి గురై దుర్మరణం చెందారు. మృతదేహాలను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుల అకస్మిక మరణంతో అన్నంబాక గ్రామంలో విషాదం నెలకొంది.

# టీడీపీలో సభ్యత్వ నమోదు చేసుకోండి

## -గాలి మురళినాయుడు

**విశాలాంధ్ర–తొట్టంబేడు**: ఉత్తమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం పంచాయతీలో ఆదివారం ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి మురళినాయుడు మాట్లాడుతూ... 2024- 26 సంవత్సరానికి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు సభ్యత్వ నమోదు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం జరిగితే రూ.5లక్షల వరకు బీమా ఇస్తారన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు మెడికల్ బిల్లులు ఉన్నట్లయితే దానికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు చెల్లిస్తారన్నారు. ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మునిచంద్రారెడ్డి, శివ, దుర్గారెడ్డి, చెంగయ్య, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటమికి అతీతుడు రమేష్ : వక్తలు

## - ఆత్మకథ ఆవిష్కరణ



**విశాలాంధ్ర–తిరుపతి :** తిరుపతికి చెందిన విద్యావేత్త, డాక్టర్ వి.యస్. రమేష్ బాబు రచించిన ఆత్మకథ నా అడుగు ఎప్పుడూ ముందుకే అన్న పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారంఉదయం 10.30 గంటలకు రాస్ భవనం లో జరిగింది. ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్వీయూ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, శ్వేత పూర్వ సంచాలకులు భూమన్, విశ్రాంత ఎస్వీ ఏ.వి .ఎస్.స్వామీ, రచయిత కోట పురుషోత్తం, ఎస్. పి. డబ్లుయూ కాలేజీ పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య స్వరాజ్య లక్ష్మీ , ఆచార్య చంద్రయ్య, డి. మస్తానమ్మ ప్రసంగిస్తూ... రమేష్ బాబు ఆత్మ కథ గెలుపు ఓటములు సహజము, ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలని చెబుతుందన్నారు. కర్తవ్య నిష్ఠ కలిగిన వ్యక్తి ఆత్మకథ అందరూ చదివి వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవచ్చునన్ని తెలిపారు. ఈ పుస్తక రచయిత రమేష్ బాబు విత్తనం వంటి వాడు... అనుకూల సమయం లో మొలకెత్తుతాడు అని పేర్కొన్నారు. వ్యక్తిగా స్నేహ శీలి అని అన్నారు. జీవితంలో ఒక ద్వారం మూసుకున్నా మరో ద్వారం తెరిచే ఉంటుంది అనేది ఈ పుస్తకం సారాంశమనీ,గ్రామీణ జీవితము నుంచి వచ్చినా ఇంత ఉన్నత చదువులు చదువుకోవడం సాధ్యమనీ రచయిత రమేష్ బాబు రుజువు చేశారని ఆయన 8 పీజీ డిగ్రీలు గురుతు చేస్తాయన్నారు. ఎస్వీయూ ఆచార్యులు పి. సి. వెంకటేశ్వర్లు పుస్తక సమీక్ష చేశారు. అనంతరం అతిథులు, ఆత్మీయులు రమేష్ బాబు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శేషయ్య, ఆచార్య దేవసేన నాయుడు, ఆచార్య దామోదర నాయుడు, టీటీడీ పూర్వ డి ఈ వో నాగరాజ నాయుడు, ఏ. మంజునాథ్, సాకంనాగరాజ, వాకా ప్రసాద్, పేరూరుబాల సుబ్రహ్మణ్యం, ఏనుగు అంకమ నాయుడు, వేమూరి జయరాం ప్రసాద్, ఆచార్య సి. గోవిందరాజులు, మౌని,కంపల్లె రవిచంద్రన్, కొణిదెల శోభ, సుభద్ర, షణ్ముగం, భూపాల్ నాయుడు, శ్రీమన్నారాయణ, పాస్ బాలకృష్ణ, ఆచార్య శౌరయ్య, సీకాం కాలేజీ సురేంద్ర నాథ రెడ్డి, రచయిత కుటుంబం, బంధువులు పాల్గొన్నారు.

# యంత్రాలతో వరి నాట్లు

## తక్కువ ఖర్చు- సమయం ఆదా- పెరుగుతున్న దిగుబడి

**విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :** మారుతున్న జీవన శైలితో పాటు తగ్గుతున్న వ్యవసాయ కూలీల సంఖ్య వలన వరినాట్లు నాటేటువంటి పనులను చెయ్యడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఇందుకు ప్రత్యామ్నాయంగా వరినాటు యంత్రాలు మనకి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.ఇవి ఎప్పటినుంచో ఉన్నపటికీ వీటి యొక్క వాడకం మన మండలంలో అంతగా రైతు ఆదరణ పొందలేదు , కానీ ఇప్పుడు వరినాటు యంత్రం పై ఆసక్తి చూపుతున్నారు.నారు పెంచడం ఈ వరి నాటు యంత్రం లోని ముఖ్యమైన ప్రక్రియ. ప్రత్యేక ట్రే లలో సరైన పద్ధతుల ద్వారా పెంచిన నారు మాత్రమే యంత్రం ద్వారా నాటేందుకు వీలవుతుంది. మండలంలో రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల ఏర్పాటుకు భూములు సేకరించడంతో కొన్ని గ్రామాలలో వ్యవసాయకు అనువైన భూములు కూడా పరిశ్రమలకు వెళ్లిపోయాయి. దీంతో వ్యవసాయం కొనసాగించడానికి కూలీలు అందుబాటులో లేకపోవడంతో యంత్రాలే రైతుకు శరణ్యం అంటూ వ్యవసాయం కొనసాగి స్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతంలోని మహిళలు, యువకులు, పరిశ్రమ కార్మికులుగా జీవనం కొనసాగి స్తున్నారు. దీంతో వ్యవసాయం చేయడానికి రైతులకు ఇబ్బందిగా మారుతున్నది. కొన్ని గ్రామాల్లో వ్యవసాయం కొనసాగించలేక బీడు భూములుగా మారిపోయిన దాఖలాలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో కాక మండలంలో కూడా అధిక శాతం సాగుచేసే ప్రధాన ఆహార పంట వరి, దాని పెరుగుతున్న జనాభాకు ఆహారం కొరకు ధాన్యం, పశువులకు మేత మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధిని అందిస్తోంది.ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో వేల హెక్టార్లకు పైగా సాగు చేసే ప్రధాన పంట వరి. ఈ ఏడాది వర్షాల ప్రభావం అంతంత మాత్రంగానే ఉన్నది. మండలంలో వర్షాలు గణనీయంగా పెరిగింది అయితే నాటు సమయంలో కూలీలు కొరత తీవ్రంగా ఉన్నందువలన, సమయానికి నాట్లు వేయక దిగుబడి తగ్గుతున్నది. ఈ నేపథ్యంలో కొందరు రైతులు వ్యవసాయ యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు, కూలీల వరి నాటు కర్చు ఒక్క ఎకరం భూమి కి సుమారు 6000 రూపాయలు చెల్లించాలి, నారు మడికి ఒకటిన్నర సంచి కి ఖర్చు 1800 రూపాయలు ఖర్చు చేయాలి, మొత్తం ఒక ఎకరాకి సుమారు 7800 రూపాయలు ఖర్చు పెట్టాలి, యంత్రాలతో వ్యవసాయం కొనసాగిస్తున్న మండలంలో రైతు సముద్రాల గోపి నాయుడు ఎకరానికి యంత్రం ఖర్చు ?1,200, నారుమడికి 4500 మొత్తం 5700 తో వ్యవసాయం ముగించవచ్చు అన్నారు, 2500 రూపాయలు రైతుకు ఆదా అవుతున్నదని రైతు పేర్కొంటున్నారు, కూలీల కొరతను అధిగమించి సరైన సమయానికి నాట్లు వేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, తెలుగు గంగ నీటి ఆధారంతోనే వ్యవసాయంపై ఆశలు పెట్టుకొని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం కొనసాగించడానికి యంత్రాల ద్వారా అనేక లాభాలు ఉన్నాయని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

# 13న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం

**విశాలాంధ్ర –తిరుపతి:** నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్థానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువు మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్తారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.ప్రాశస్త్యం...పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.నంబదువాన్ కథ కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్థానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.సూర్యదయానికి ముందే ఎందుకు? 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.ఆస్థానం ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

### ఆటో డ్రైవర్లకు

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: ఏఐటియుసి

**విశాలాంధ్ర–సత్యవేడు:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబి పురం మండల కేంద్రంలో ఏ ఐటియుసి ఆధ్వర్యంలో రమేష్ అధ్యక్షతన ఆటో డ్రైవర్ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సత్యవేడు నియోజకవర్గ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు ఎం సుభాష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ 50 సంవత్సరములకే పెన్షన్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం. వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అనేక సౌకర్యాలు కల్పిస్తామని జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేస్తామని ప్రతి ఆటో డ్రైవర్ కు వాహన మిత్ర స్కీం కింద 15000 ఇస్తామని ఆటో డ్రైవర్ పిల్లలకు విద్యా దీవెన కింద ప్రతి సంవత్సరం 25 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని ఆటో డ్రైవర్లకు వర్తింప చేస్తామని వాగ్దానం చేశారు ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని వెంటనే ఎన్నికల్లో వాగ్దానాలు అమలు చేయాలని సుభాష్ డిమాండ్ చేశారు అమలు చేయకపోతే ఆటో డ్రైవర్లను సంఘటితం చేసి ఏఐటియుసి ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే వి బి పురం లో నా ఆటో డ్రైవర్లు రమేష్ అయ్యప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి
- ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

**విశాలాంధ్ర-చిత్తూరు:** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూరు పివికేఎన్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీనివెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107, 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 23 మంది సభ్యులతో ఏఐఎస్ఎఫ్ చిత్తూరు నగర కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధ్యక్షులుగా యామిని కార్యదర్శులు బాలాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా మనిధర్ ప్రేమ్నాద్ కుప్పయ్య సహాయ కార్యదర్శులుగా నవ్య మోనిషా పల్లవి సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మున్నా చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని బెల్టు షాపుల్లో తనిఖీలు

**విశాలాంధ్ర-దొరవారిసత్రం:** 'అధికారమా.. అహంకారమా' అనే వార్త ఆదివారం 'విశాలాంధ్ర' జాతీయ దినపత్రికలో ప్రచురిత మైంది. ఈ వార్తకు స్పందించిన గూడూరు స్క్వాడ్‌టీం సిఐ బాలక్రిష్టయ్య, సూళురుపేట ఎక్సైజ్ సిఐ సురేంద్రబాబు, ఎస్ఐ రఫి, సిబ్బంది ప్రేమ్‌లు దొరవారిసత్రం మండల పరిధిలోని కల్లూరు, కల్లూరు కండ్రిగ, శ్రీధనమల్లి, తోగరమూడి తదితర గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమానం ఉన్న షాపులను తనిఖీ చేసి మందు బాటిళ్లను పరిశీలించారు. శ్రీధనమల్లి గ్రామంలో బెల్ట్ కోసం పాట ఏర్పాటు చేసిన నిర్వాహకుల వివరాలను సేకరించారు. ఎవరైనా బెల్ట్ షాపు ఏర్పాటు చేసినా, బెల్ట్‌కు ప్రోత్సహించినా ఉపక్షేంచేది లేదని స్క్వాడ్ టీం సిఐ బాలక్రిష్టయ్య తెలిపారు.

## ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం ఐఏఎస్ అధికారి కన్నబాబు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పలమనేరు వాసికి రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**విశాలాంధ్ర-పలమనేరు:** పలమనేరు పట్టణానికి చెందిన శ్రీధర్ బాబు గంగవరం మండలం మేలుమాయి గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులుగా శ్రీధర్ ను ప్రకటించడంతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను బెస్ట్‌గా తీర్చిదిద్దడంలో ఆయన ముందు ఉంటారని, గతంలో పత్తికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో సుమారు 80 లక్షల రూపాయలతో పాఠశాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందని సహోద్యోగులు తెలిపారు. ఏ స్కూల్లో పనిచేసినా ఆ స్కూల్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ముందుంటారని,అంతేకాకుండా పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌరవం లభించడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా భాను ప్రకాష్ రెడ్డి రెండవసారి నియమితులైన సందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఆయన మిత్రబృందం, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గౌరవ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, పూతలపట్లు ఎమ్మెల్యే మురళీమోహన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డిని శాలువతో సత్కరించి, బొకే అందజేస్తున్న బిజెపి యువ నాయకులు గవ్వల అశోక్, కిరణ్, నరసింహ, శ్రీను, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ నోట్ల తయారీ ముఠా అరెస్ట్

**విశాలాంధ్ర-పుత్తూరు:** పుత్తూరు తిరుపతికి చెందిన దొంగ నోట్లు తయారీ ముఠాను పుత్తూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. డీఎస్పీ రవికుమార్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. తిరుపతి చెర్లోపల్లిలోని తులిప్ రెసిడెన్సీ వద్ద గల ఆర్.రమేష్ తన ఇంటిలోని భార్య ఆర్.సంధ్య (40) కూతురు నిషా (25) స్నేహితుడు మునికృష్ణారావు (32) లతో కలిసి దొంగ నోట్లు తయారు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా దొంగ నోట్లు ఎలా తయారు చేసే విధానాన్ని నేర్చుకొని అందుకు తగిన పరికరాలను సమకూర్చుకున్నారు. మూడు నెలలు పాటు దొంగ నోట్లు తయారీ ప్రాక్టీసు చేశారు. తర్వాత గత మూడు నెలల్లో 500 నోట్లను సుమారు 10 లక్షల మేరకు తయారు చేశారు. వీటిని తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు, వెంకటగిరి, చిత్తూరులో చలామణి చేశారు. చివరగా పుత్తూరులో పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 192 వంద రూపాయలు నోట్లు కలిగిన కటింగ్ చేయమని 48 షీట్లు 156 ఐదు వందల రూపాయలు నోట్లు కలిగిన కటింగ్ చేయమని 39 షీట్లు కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నోట్లు తయారీకి అవసరమైన 29 రకాల పరికరాలతో పాటు వోక్స్ వాగన్ కారును స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరులోని నిర్మల ప్రొవిజనల్ స్టోర్ యజమాని కె.కుప్పయ్య శెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన నలుగురిని పుత్తూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో సిఐ కెవి సురేంద్ర నాయుడు ఎస్సై ఓబయ్య క్రైమ్ డిపార్ట్‌మెంట్ బృందం తదితరులు పాల్గొన్నారు.